28-12-2023 ప్రాత:మురళి ఓంశాంతి "బాప్ దాదా" మధువనం

"మధురమైన పిల్లలూ - దానమును సదా పాత్రులకే ఇవ్వాలి, అనవసరంగా సమయాన్ని వ్యర్థం చేయకూడదు. వినే సమయంలో వినేవారి వృత్తి ఎటువైపుకు వెళ్తుంది అని ప్రతి ఒక్కరి నాడిని గమనించండి"

ప్రశ్న:- పావన ప్రపంచములోకి వెళ్ళేందుకు పిల్లలైన మీరు చాలా భారీ పథ్యాన్ని పాటిస్తారు, మీ పథ్యము ఏమిటి?

జవాబు:- గృహస్థ వ్యవహారములో కమలపుష్ప సమానంగా ఉండడమే అన్నింటికన్నా భారీ పథ్యము. మనము మొత్తం అనంతమైన పాత ప్రపంచమంతటినీ త్యాగం చేస్తాము. ఒక కంటిలో మధురమైన ఇల్లు ఉంది, ఇంకొక కంటిలో మధురమైన రాజధాని ఉంది. ఈ పాత ప్రపంచాన్ని చూస్తూ కూడా చూడకూడదు - ఇది చాలా పెద్ద పథ్యము, ఈ పథ్యము ద్వారానే పావన ప్రపంచములోకి వెళ్ళిపోతారు.

పాట:- ఓర్పు వహించు మానవా... (ధీరజ్ ధర్ మనువా...)

ఓం శాంతి. పాటను వినడంతోనే పిల్లలకు సంతోషపు పాదరసం పైకి ఎక్కాలి ఎందుకంటే ప్రపంచంలో దుఃఖమైతే ఉండనే ఉంది. మనుష్యమాత్రులు నాస్తికులుగా ఉన్నారు అనగా వారికి తండ్రి గురించి తెలియదు. ఇప్పుడు మీరు నాస్తికుల నుండి ఆస్తికులుగా అవుతున్నారు. మన సుఖమయమైన రోజులు వస్తున్నాయని పిల్లలైన మీకు ఇప్పుడు తెలుసు. మీరు ఎక్కడికి వెళ్ళినా కానీ మొట్టమొదట - మనం మనల్ని బ్రహ్మాకుమార-బ్రహ్మాకుమారీలుగా ఎందుకు పిలిపించుకుంటాము అని మీరు మీ పరిచయాన్ని ఇవ్వండి. బ్రహ్మా ప్రజాపిత, వారు శివుని సంతానము. ఉన్నతోన్నతమైనవారు అని ఆ నిరాకారుడిని అంటారు. బ్రహ్మా, విష్ణు, శంకరులు వారి పిల్లలు. విష్ణువును మరియు శంకరుడిని ఎప్పుడూ ప్రజాపిత అని అనరు. ప్రజాపిత బ్రహ్మా ఇక్కడ ఉన్నారు. చూడండి, ఈ పాయింటును మంచి రీతిలో ధారణ చేయండి. లక్ష్మీ-నారాయణులను, రాధా-కృష్ణులను ప్రజాపిత అని అనరు. ప్రజాపిత బ్రహ్మా అన్న పేరు ప్రసిద్ధమైనది. ఈ ప్రజాపిత సాకారమైనవారు. స్వర్గ రచయిత అయితే పరమపిత పరమాత్మ శివుడు. స్వర్గ రచయిత బ్రహ్మా కాదు, నిరాకారుడైన పరమాత్మయే వచ్చి ప్రజాపిత బ్రహ్మా ద్వారా స్వర్గాన్ని రచిస్తారు. వారి పిల్లలమైన మనము ఎంత ఎక్కువ మంది ఉన్నాము. ఆత్మలు పరమపిత శివుని సంతానము. అర్థం చేయించేందుకు చాలా మంచి విధానము కావాలి. ఈ విధంగా చెప్పండి - వారు మాకు రాజయోగాన్ని నేర్పిస్తారు. బ్రహ్మా ద్వారా సృష్టి ఆదిమధ్యాంతాల రహస్యాన్ని అర్థం చేయిస్తారు. కావున మొదట ఈ బ్రహ్మా వింటారు. జగదాంబ కూడా వింటారు. మనము బి. కే.లము. కన్య అంటే 21 కులాలను ఉద్ధరించేవారు, 21 జన్మల సుఖాన్నిచ్చేవారు అని కూడా అంటూ ఉంటారు. మనము పరమపిత పరమాత్మ నుండి 21 జన్మలు సత్య-త్రేతాయుగాలలో సుఖాన్ని పొందేందుకు వారసత్వాన్ని తీసుకుంటాము. తప్పకుండా సత్య-త్రేతాయుగాలలో భారత్ సదా సుఖమయంగా ఉండేది, పవిత్రత కూడా ఉండేది. వారు మనకు తండ్రి, వీరు తాతగారు. మరి ఎవరి వద్దనైతే ఇంతమంది పిల్లలు ఉన్నారో, వారికి ఎటువంటి చింత ఉండదు. వారికి ఎంతమంది పిల్లలు ఉన్నారు! మనకు బ్రహ్మా ద్వారా శివబాబా రాజయోగాన్ని నేర్పిస్తారు. ఆ అనంతమైన తండ్రి నుండి మనకు వారసత్వం లభిస్తుంది. మొత్తం ప్రపంచమంతా పతితంగా ఉంది, దానిని పావనంగా చేసేవారు ఒక్క తండ్రే. పాత ప్రపంచాన్ని పరివర్తన చేసే స్వర్గ రచయిత ఆ సద్గురువే, వారు సర్వుల సద్గతిదాత. కొత్త ప్రపంచంలో లక్ష్మీ-నారాయణుల రాజ్యమే ఉంటుంది. భారత్ లో దేవీ-దేవతల రాజ్యం ఏదైతే ఉండేదో, ఆ దేవతలే 84 జన్మలు తీసుకుంటారు, ఆ తర్వాత వర్ణాల గురించి కూడా చెప్పాల్సి ఉంటుంది. ముందు నుండే వారి సమయం తీసుకోవాలి. ఈ విధంగా చెప్పండి - ఈ విషయాలను మనసు పెట్టి మంచి రీతిలో వినండి, బుద్ధిని భ్రమింపజేయకండి, అన్నయ్య గారు, అక్కయ్య గారు, మీరంతా వాస్తవానికి శివుని సంతానము. ప్రజాపిత బ్రహ్మా మొత్తం వంశవృక్షానికి హెడ్. బ్రహ్మా ముఖవంశావళి బ్రాహ్మణులమైన మనము వారి నుండి వారసత్వాన్ని తీసుకుంటున్నాము. యోగబలంతో విశ్వ రాజ్యాన్ని పొందుతాము, అంతేకానీ బాహుబలంతో కాదు. మనము ఇళ్ళు-వాకిళ్ళను వదలము, మనము మన ఇళ్ళలోనే ఉంటాము. ఇది మనుష్యుల నుండి దేవతలుగా తయారయ్యేటువంటి స్కూల్. మనుష్యులెవ్వరూ దేవతలుగా తయారుచేయలేరు. ఈ ప్రపంచమే పతితమైనది. నీటి గంగ పతిత-పావని కాదు. పదే-పదే అందులో స్నానం చేయడానికి వెళ్తారు కానీ పావనంగా అవ్వనే అవ్వరు. అలాగే రావణుడి ఉదాహరణ కూడా ఉంది. పదే-పదే రావణుడిని కాలుస్తూ ఉంటారు కానీ రావణుడు మరణించడు. ఈ రావణుడి పోస్టర్ ను కూడా తీసుకువెళ్ళాలి. ఏదైనా పెద్ద స్థానానికి వెళ్ళేటప్పుడు ఆల్బమ్ ను కూడా తీసుకువెళ్ళాలి.

చూడండి, వీరంతా పిల్లలు. వీరంతా పవిత్రంగా ఉంటామని ప్రతిజ్ఞ చేసినవారు. వాస్తవానికి అందరూ బ్రహ్మా పిల్లలు. ప్రజాపిత బ్రహ్మ వంశవృక్షానికి హెడ్. ఈ సమయంలో మేము ప్రాక్టికల్ గా బ్రహ్మాకుమార-కుమారీలము, నిజానికి మీరు కూడా బ్రహ్మాకుమార-కుమారీలే కానీ మీరు గుర్తించలేదు. ఇప్పుడు ప్రపంచంలో సత్యమైన బ్రాహ్మణులు ఎవ్వరూ లేరు. సత్యమైన బ్రాహ్మణులము మనమే. రాజ్యాన్ని కూడా మనమే పొందుతాము. ఇది బ్రాహ్మణుల వంశవృక్షము. బ్రాహ్మణులు పిలక వంటివారు. శ్రీకృష్ణుడు భగవంతుడు కారు అని పిల్లలకు అర్థం చేయించారు. వారు పూర్తి 84 జన్మలను తీసుకుంటారు. 84 జన్మలు పూర్తవుతూనే మళ్ళీ దేవతగా అవ్వాలి. అలా ఎవరు తయారుచేస్తారు? తండ్రి తయారుచేస్తారు. మనము వారి నుండి రాజయోగాన్ని నేర్చుకుంటున్నాము. ఏక్ ఓంకార్ అన్న మహిమ వారిదే. వారు నిరాకారుడు, నిరహంకారి. వారు వచ్చి సేవ చేయవలసి ఉంటుంది. వారు పతిత ప్రపంచంలోకి, పతిత శరీరంలోకి వస్తారు. ఇప్పుడు ఆ గీత అధ్యాయమే రిపీట్ అవుతుంది. ఇంతకుముందు మహాభారీ యుద్ధము జరిగింది, అందరూ దోమల వలె వెళ్ళిపోయారు. ఇప్పుడిది ఆ సమయమే. పరమపిత పరమాత్మ శివ భగవానువాచ, వారు రచయిత. స్వర్గంలో లక్ష్మీ-నారాయణుల రాజ్యం ఉండేది. సృష్టిని సతోప్రధానంగా చేయడము తండ్రి కర్తవ్యమే. మనం వారిని బాబా-బాబా అని అంటాము. వారు తప్పకుండా వస్తారు, శివరాత్రి కూడా ఉంది. దీని అర్థాన్ని కూడా తెలియజేయాలి. పాయింట్లు నోట్ చేసుకుని ధారణ చేయాలి. పాయింట్లు బుద్ధిలో ఉండాలి. కన్యల బుద్ధి బాగుంటుంది. కుమారీలకు కాళ్ళు కడుగుతారు. ఆ మాటకొస్తే కుమారులు మరియు కుమారీలు, ఇరువురూ పవిత్రమైనవారే. కానీ కుమారీ పేరు ఎందుకు మహిమ చేయబడుతుంది? ఎందుకంటే కన్య అంటే 21 కులాలను ఉద్ధరించేవారు అని ఇప్పుడు మీకేదైతే పేరు ఉందో, మీ ఆ గౌరవము కొనసాగుతూ వచ్చింది. మనం భారత్ కు ఆత్మిక సేవ చేస్తాము. మన గురువు, సహాయకుడు పరమపిత పరమాత్మ శివుడు. వారి నుండి మనం యోగబలం ద్వారా శక్తిని తీసుకుంటాము, తద్వారా మనం 21 జన్మలు సదా ఆరోగ్యవంతులుగా అవుతాము. ఇది గ్యారంటీ. కలియుగంలో అందరూ రోగులే, ఆయుష్షు కూడా తక్కువగా ఉంది. సత్యయుగంలో అంత ఎక్కువ ఆయుష్షు కలవారు ఎక్కడి నుండి వస్తారు? ఈ రాజయోగం ద్వారా అంతటి దీర్ఘాయువు కలవారిగా అవుతారు. అక్కడ అకాల మరణాలు సంభవించవు. ఒక శరీరాన్ని వదిలి మరొకటి తీసుకోవడం జరుగుతుంది. ఇది పాత శరీరము. శివబాబా స్మృతిలో ఉంటూ ఈ దేహ సహితంగా దేహపు సర్వ సంబంధాలను మర్చిపోవాలి. బుద్ధి ద్వారా మనం అనంతమైన త్యాగము చేస్తాము. ఇది మన బుద్ధియోగము యొక్క ఆత్మిక యాత్ర. ఆ దైహిక యాత్రలను మనుష్యులు నేర్పిస్తారు. బుద్ధియాత్రను నేర్పించేవారు తండ్రి తప్ప ఇంకెవ్వరూ లేరు. ఈ రాజయోగాన్ని నేర్చుకునేవారే స్వర్గంలోకి వస్తారు. ఇప్పుడు మళ్ళీ అంటు కట్టబడుతుంది. మనమందరం ఆ తండ్రికి పిల్లలము, పిల్లలైన మనకు శివబాబా నుండి వారసత్వం లభిస్తుంది. ఈ దాదా కూడా శివబాబా నుండి వారసత్వాన్ని తీసుకుంటారు. మీరు కూడా అనంతమైన తండ్రి నుండి వారసత్వాన్ని తీసుకోండి. ఇది పెద్ద హాస్పిటల్. మనం 21 జన్మల వరకు ఇక ఎప్పుడూ రోగులుగా అవ్వము. మనం భారత్ కు సత్యమైన సేవను చేస్తున్నాము, అందుకే శివ శక్తి సైన్యము అన్న గాయనము ఉంది.

ఇప్పుడు తండ్రి అంటారు - స్మృతి ద్వారా మీ వికర్మలను వినాశనం చేసుకున్నట్లయితే ఆత్మ శుద్ధముగా అవుతుంది మరియు జ్ఞానాన్ని ధారణ చేసినట్లయితే మీరు చక్రవర్తీ రాజులుగా అవుతారు. మనం పవిత్రంగా అయినట్లయితే లక్ష్మిని లేక నారాయణుడిని వరిస్తాము. సర్వగుణ సంపన్నులుగా, సంపూర్ణ నిర్వికారులుగా ఇక్కడే తయారవ్వకపోతే లక్ష్మీ-నారాయణులను ఎలా వరిస్తారు? అందుకే - లక్ష్మీ-నారాయణులను వరించేందుకు యోగ్యులుగా అయ్యారా అని స్వయాన్ని అద్దంలో చూసుకోండి అని చెప్పడం జరుగుతుంది. పూర్తి నష్టోమోహులుగా అవ్వకపోతే లక్ష్మిని వరించలేరు, అప్పుడిక ప్రజలలోకి వెళ్ళిపోతారు. శివబాబా కూడా పరంధామం నుండి రావలసి ఉంటుంది. తప్పకుండా పతిత ప్రపంచంలోకి వస్తేనే కదా పావనంగా తయారుచేసి తీసుకువెళ్తారు. ఇక్కడ మనం ఎంతో పథ్యాన్ని కూడా పాటిస్తాము. మన ఒక కంటిలో మధురమైన ఇల్లు మరియు ఇంకొక కంటిలో మధురమైన రాజధాని ఉన్నాయి. మనం మొత్తం ప్రపంచమంతటినీ త్యాగం చేస్తాము. ఇంట్లో, గృహస్థంలో ఉంటూ కమల పుష్ప సమానంగా పవిత్రంగా ఉంటాము. ఇది వానప్రస్థావస్థ, ఇక ముక్తిధామం కోసం పురుషార్థం చేద్దాము అని వృద్ధులు భావిస్తారు. ఈ సమయంలోనైతే అందరిదీ వానప్రస్థావస్థయే. ప్రతి ఒక్కరికీ తండ్రి నుండి వారసత్వాన్ని తీసుకునే హక్కు ఉంది. దుఃఖధామాన్ని మర్చిపోవాలి. ఇది బుద్ధి ద్వారా చేసే త్యాగము. మనం బుద్ధి ద్వారా పాత ప్రపంచాన్ని మరిచి కొత్త ప్రపంచాన్ని స్మృతి చేస్తాము. అప్పుడు అంతమతిని బట్టి గతి ఏర్పడుతుంది. ఇది అన్నింటికన్నా పెద్ద గాడ్ ఫాదర్లీ యూనివర్సిటీ. భగవానువాచ - నేను రాజయోగాన్ని నేర్పించి మనుష్యుల నుండి దేవతలుగా తయారుచేస్తాను. ఇలా-ఇలా అర్థం చేయించాలి. చెప్పండి - మేము ఏదైతే వినిపిస్తామో, అది కూర్చొని వినండి. మధ్యలో ప్రశ్నలు అడిగితే ఆ ప్రవాహము ఆగిపోతుంది. మేము మీకు మొత్తం సృష్టిచక్రపు రహస్యాన్ని తెలియజేస్తాము, డ్రామాలో శివబాబా పాత్ర

ఏమిటి, లక్ష్మీ-నారాయణులు ఎవరు, మేము అందరి జీవిత కథలను వినిపిస్తాము. ప్రతి ఒక్కరి నాడిని చూడాలి. సరిగ్గా వింటున్నారా, వెర్రివాని వలె కూర్చోలేదు కదా, ఇటూ-అటూ చూడడం లేదు కదా అని ఆ సమయంలో వారి వృత్తి ఎలా ఉంది అనేది గమనించాలి. ఎవరెవరు ఎదురుగా వింటూ సంతోషంలో ఊగుతున్నారు అని ఇక్కడ బాబా కూడా చూస్తారు. ఇది జ్ఞాన డ్యాన్స్. ఆ స్కూళ్ళు అయితే చిన్నగా ఉంటాయి కావున అక్కడ టీచర్లు మంచి రీతిలో గమనించి నంబరువారుగా కూర్చోబెట్టగలరు. ఇక్కడైతే ఎంతోమంది ఉన్నారు, నంబరువారుగా కూర్చోబెట్టలేరు. కావున గమనించాల్సి ఉంటుంది - ఎవరి బుద్ధి ఎటూ పరిగెత్తడం లేదు కదా? చిరునవ్వుతో ఉన్నారా? సంతోషపు పాదరసం పైకి ఎక్కుతుందా? అటెన్షన్ తో వింటున్నారా? దానము సదా పాత్రులకే ఇవ్వాలి. అనవసరంగా సమయాన్ని వ్యర్థం చేసుకోకూడదు. నాడిని చూసే వివేకము కూడా కావాలి. మనుష్యులైతే భయపడతారు, అందులోనూ విశేషంగా సింధీలు - బి.కె.లు ఏమైనా గారడి చేసేస్తారేమో అని అనుకుంటారు, అందుకే అసలు ఎదురుగా చూడనే చూడరు.

బ్రాహ్మణులైన మీరే త్రికాలదర్శులుగా అవుతారని శివబాబా అర్థం చేయిస్తారు, ఆ తర్వాత వర్ణాల రహస్యాన్ని కూడా అర్థం చేసుకోవాలి. హం సో యొక్క అర్థాన్ని కూడా అర్థం చేయించాలి, ఆత్మనైన నేనే పరమాత్మ అని అనడం తప్పు. బ్రహ్మ తత్వాన్ని నమ్మేవారు కూడా కొందరు ఉన్నారు. వారు - అహం బ్రహ్మాస్మి అని అంటారు. మాయ అంటే పంచ వికారాలే. మనము బ్రహ్మ తత్వాన్ని నమ్ముతాము. బ్రహ్మము అనేది మహాతత్వము, అది మన నివాస స్థానము. ఏ విధంగా హిందుస్థాన్ లో నివసించేవారు తమ ధర్మాన్ని హిందూ ధర్మము అని అంటారో, అలాగే వారు కూడా బ్రహ్మ తత్వము విషయంలో నేనే బ్రహ్మమును అని అంటారు. తండ్రి మహిమ వేరు. సర్వగుణ సంపన్నులు, 16 కళల సంపూర్ణులు... ఈ మహిమ దేవతలది. ఆత్మ శరీరంతోపాటు ఉన్నప్పుడే దానికి మహిమ ఉంటుంది. ఆత్మయే పతితంగా మరియు పావనంగా అవుతుంది. ఆత్మను నిర్లేపి అని అనలేరు. ఇంత చిన్నని ఆత్మలో 84 జన్మల పాత్ర ఉంది. మరి ఆత్మను నిర్లేపి అని ఎలా అంటారు?

ఇప్పుడు బాబా శాంతిని స్థాపన చేస్తారు, మరి పిల్లలైన మీరు బాబాకు ఏ ప్రైజ్ ను ఇస్తారు? వారు మీకు 21 జన్మల స్వర్గ రాజధాని అనే ప్రైజ్ ను ఇస్తారు. మీరు బాబాకు ఏమిస్తారు? తండ్రికి ఎవరెంత ప్రైజ్ ను ఇస్తారో, అంతే మళ్ళీ తండ్రి నుండి తీసుకుంటారు కూడా. మొట్టమొదట ప్రైజ్ ఇతను ఇచ్చారు. శివబాబా అయితే దాత. రాజులు ఎప్పుడూ తమ చేతులతో ఈ విధంగా తీసుకోరు. వారిని అన్నదాత అని అంటారు. మనుష్యులను దాత అని అనలేరు. మీరు సన్యాసులు మొదలైనవారికి ఇచ్చినా కానీ దాని ప్రతిఫలమైతే ఎంతైనా దాత అయిన శివబాబాయే ఇస్తారు. అంతా ఈశ్వరుడే ఇచ్చారు, ఈశ్వరుడే తీసుకుంటారు అని అంటారు, మరి ఎవరైనా మరణించినప్పుడు ఎందుకు ఏడుస్తారు? వాస్తవానికి వారు తీసుకోరు కూడా, అలాగే ఇవ్వరు కూడా. జన్మ అనేది లౌకిక తల్లిదండ్రులు ఇస్తారు. కావున ఎవరైనా మరణిస్తే వారికే దుఃఖము కలుగుతుంది. ఒకవేళ ఈశ్వరుడే ఇచ్చి, వారే తీసుకుంటే దుఃఖము ఎందుకు కలుగుతుంది. బాబా అంటారు, నేనైతే సుఖ-దుఃఖాలకు అతీతుడను. ఈ దాదా తమదంతా ఇచ్చారు, అందుకే ఫుల్ ప్రైజ్ ను కూడా తీసుకుంటున్నారు. కన్యల వద్దనైతే ఏమీ లేదు. ఒకవేళ వారికి తల్లిదండ్రులు ఇస్తే, అప్పుడు వారు శివబాబాకు ఇవ్వొచ్చు. మమ్మా కూడా పేదవారు, కానీ ఎంత వేగంగా ముందుకు వెళ్ళారో చూడండి. తనువు-మనస్సు-ధనముతో సేవ చేస్తున్నారు.

మనం శాంతిధామం మీదుగా సుఖధామంలోకి వెళ్తామని మీకు తెలుసు. ఎప్పటివరకైతే మనం తండ్రి వద్దకు వెళ్ళమో, అప్పటివరకూ అత్తవారింటికి ఎలా వెళ్ళగలము? పుట్టింటిలో కూర్చున్నారు. మొదట తండ్రి వద్దకు వెళ్తారు, ఆ తర్వాత అత్తవారింటికి వస్తారు. ఇది శోకవాటిక, సత్యయుగము అశోకవాటిక. అచ్ఛా!

మధురాతి-మధురమైన సికీలధే పిల్లలకు మాత-పిత బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. ఈ వానప్రస్థావస్థలో మధురమైన ఇంటిని మరియు మధురమైన రాజధానిని స్మృతి చేయడం తప్ప బుద్ధి ద్వారా మిగిలినవాటన్నింటినీ మర్చిపోవాలి. పూర్తి నష్టోమోహులుగా అవ్వాలి.

2. బుద్ధియోగము ద్వారా అనంతమైన త్యాగము చేసి ఆత్మిక యాత్రను చేయాలి. శ్రీమతముపై పవిత్రంగా అయి భారత్

యొక్క సత్యమైన సేవను చేయాలి.

వరదానము:- శ్రేష్ఠ కర్మలు రూపీ కొమ్మకు వేలాడేందుకు బదులుగా ఎగిరే పక్షిగా అయ్యే హీరో పాత్రధారీ భవ

సంగమయుగములో ఏ శ్రేష్ఠ కర్మలనైతే చేస్తారో - ఆ శ్రేష్ఠ కర్మలు వజ్రపు కొమ్మ లాంటివి. సంగమయుగము యొక్క ఎటువంటి శ్రేష్ఠ కర్మ అయినా కానీ ఆ శ్రేష్ఠ కర్మ యొక్క బంధనంలో చిక్కుకోవడము లేక హద్దులోని కోరికను పెట్టుకోవడము అంటే - ఇవి బంగారు సంకెళ్ళు వంటివి. ఈ బంగారు సంకెళ్ళకు లేక వజ్రపు కొమ్మకు కూడా వేలాడకూడదు ఎందుకంటే ఎంతైనా బంధనము బంధనమే, అందుకే బాప్ దాదా ఎగిరే పక్షులందరికీ ఏ స్మృతిని ఇప్పిస్తున్నారంటే - సర్వ బంధనాలను అనగా హద్దులను దాటి హీరో పాత్రధారులుగా అవ్వండి.

స్లోగన్:- లోపలి స్థితికి దర్పణము ముఖము, ముఖము ఎప్పుడూ ఎండిపోయినట్లు ఉండకూడదు, సంతోషంగా ఉండాలి.